


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

29 శనివారం ఆగస్టు 2026 పేజీలు: 3


## రాఖీల పండగలో ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి



**సత్య నిష్ఠ:తిరుమలగిరి సాగర్ :** తిరుమలగిరి మండలంలోని,అల్వాల గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు ప్రధానోపాధ్యాయులు ఆహ్వానం మేరకు సందర్శించిన కార్యక్రమంలో రాఖీలు కట్టిన గ్రామ ప్రజలు,విద్యార్థినిలు మరియు ఉపాధ్యాయులు,వారికి రాఖీ పండుగ కానుకగా 2 అదనపు గదులు నిర్మాణానికి అయ్యే 16 లక్షల రూపాయలను బహుమతిగా అందజేసిన, స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, సోషల్ మీడియా సభ్యులు,ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా,విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యా యులు, గ్రామ వార్డు మెంబర్లు,ఉపసర్పంచ్,గ్రామ సర్పంచ్,గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు,మండల నాయకులు,మున్సిపల్ కౌన్సిలర్లు,వైస్ చైర్మన్లు,మున్సిపల్ చైర్మన్లు మరియు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్కు రాఖీ కట్టిన చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ చిన్నారులు



**నల్లగొండ-ఆగస్టు 28 (సత్యనిష్ట )**

నల్లగొండ జిల్లా కలెక్టర్, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ చంద్రశేఖర్‌కు రాఖీ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ రాఖీలు కట్టిన చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ చిన్నారులు మరియు శ్రీలత మేనేజర్.

## బట్టి కొట్టు విషయంలో పోలీసుల, సీఐ దాడి

- రాత్రికి రాత్రి బడ్డి కొట్టు మాయం చేసిన మున్సిపల్ సిబ్బంది



**కోదాడ - ఆగస్టు 28 (సత్యనిష్ట)** కోదాడ పట్టణంలో డబ్బా కొట్టు రాత్రికి రాత్రి మున్సిపల్ సిబ్బంది తొలగించారు. తొలగింపు విషయము లో శాంతి యుతంగా నిరసన తెలుపుతు, బట్టి కొట్టు ప్రాంతంలో జీవనాధారం కోల్పోయి, తమకు ఉన్న ఒక ఆధారం కోల్పోవడంతో ఆ కుటుంబం



రోడ్డుపై ఆందోళన చేస్తున్న బాధితుల పై, సంఘటన ను వీడియో తీస్తున్న ఫోటో గ్రాఫర్ పై విలేకరీ పై కోదాడ టౌన్ సీఐ శివ శంకర్ నాయక్ చెయ్యి చేసుకున్నారనీ ఆరోపణ లు విని పిస్తున్నాయి. ఈ ఘటన తో బాధితులు పట్టణ వాసుల్లో ఆందోళన నెలకొంది. పట్టణ వాసులు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. బాధితులు ఫోటో గ్రాఫర్లు పై దౌర్జన్యం, దాడి చేసిన సిఐ పై విచారణ జరిపి అలజడి కి కారణమైన సిఐ, చిరు వ్యాపారి పై చేసిన వీరంగాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇట్టి విషయమై సిఐ పై చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు ప్రజలు కోరుతున్నారు.

## తోబుట్టువుల్లా మొక్కలను కాపాడదాం

- కోదాడలో ఘనంగా వృక్షాబంధన్
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు



**కోదాడ - ఆగస్టు 28 (సత్యనిష్ట):** పర్యావరణ, పరిరక్షణ లో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్క లను తమ తోబుట్టువుల్లా భావించి సంరక్షించాలని సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు పిలుపు నిచ్చారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించు కుని శుక్రవారం స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ మరియు విజయీభవ ట్రస్ట్ కోదాడ సంయుక్త ఆధ్వర్యం లో నిర్వహించిన వృక్షాబంధన్ కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెట్లకు పర్యావరణ హితమైన రాఖీలను కట్టి నిరంతరం వాటిని కాపాడతా మని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మాట్లాడుతూ స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ సమాజ హితం కోసం నిర్వహిస్తున్న వినూత్న సేవలను కొనియాడారు. ఆర్యవైశ్య సంఘం కోదాడ అధ్యక్షుడు పైడిమర్రి నారాయణ రావు మాట్లాడుతూ చెట్లను కాపాడటం అంటే మానవాళి భవిష్యత్తును కాపాడు కోవడమేనన్నారు. ఈ కార్యక్రమం లో వెంపటి వెంకట రమణ, కో ఆర్డినేటర్స్ దేవరశెట్టి శంకర్, చిదేళ్ళ హనుమంత రావు, స్వర్ణ భారతి స్వయం సేవక్ కాలంగి వెంకటేశ్వర్లు, రామకృష్ణ ,స్వామి శ్రీనివాస రావు, యూత్ వింగ్ సభ్యులు వెంపటి ప్రసాద్, మహిళా విభాగం సభ్యులు అనంతలక్ష్మి, వెంపటి సునీత, ప్రధాన కార్యదర్శి శ్రీమతి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్ పాల్గొన్నారు.

## పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జంధ్యాల ధారణ.

- సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడు కోవాలి



**కోదాడ - ఆగస్టు 28 (సత్యనిష్ఠ):**రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించు కుని కోదాడ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యం లో శుక్రవారం జంధ్యాల ధారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు గొర్రె రాజేష్ ఆధ్వర్యంలో, ప్రధాన కార్యదర్శి చిట్టిప్రోలు గిరిప్రసాద్ నివాసంలో ఈ వేడుకను ఏర్పాటు చేశారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, నూతన యజ్ఞోపవీతాలను (జంధ్యాలను) ధరించారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ పద్మశాలి కులస్థులు అందరూ ఐక్యంగా ఉంటూ సాంప్రదాయా లను, సంస్కృతిని కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమం లో పద్మశాలి సంఘం ముఖ్య నాయకులు సంగిశెట్టి గోపాల్, కొంగరి నరసింహ రావు, శ్రీనివాస్, గోలి నాగరాజు, ఆనంద్ వెంకట్రావు, పిండిప్రోలు శ్రీనివాస్, యలగందుల రాఘవయ్య, యలగందుల నరసింహా రావు, కొండ వీరభద్రం, దేవరశెట్టి సైదులు, కొండ శ్రీనివాస్, చేరుపల్లి మట్టయ్య, నక్క గోపి, బుద్ధవరపు శేషగిరి, రుద్రా సీతయ్య, యామిని శ్రీనివాస్, ఎర్రగాని విష్ణుమూర్తి, జల్లా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండగ నిర్వహించిన ఏనుగుల సోదరీమణులు



**కోదాడ - ఆగస్టు 28 (సత్యనిష్ట):** భారతీయ సంస్కృతిలో భాగంగా అను బంధాలకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చే పండుగ రాఖీ పౌర్ణమి అలాంటి రాఖీ పండుగ ను, ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసి యేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగుల వీరాంజనే యులు సోదరీమణుల ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఆయనకు ముగ్గురు అక్కలు రామిశెట్టి ధనమ్మ , అనంత సరస్వతి, మాడూరి విజయ లు ముగ్గురు అక్కలు రాఖీ కట్టి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా

**కోదాడ - ఆగస్టు 28 (సత్యనిష్ట):** తెలంగాణ రాష్ట్రం లో పిఆర్టియు, టిఎస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మరియు రాష్ట్ర సంఘం అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ ఆధ్వర్యం లో మహాధర్నా హైదరాబాదు నగరం నడి బొడ్డున 50,000 మంది ఉద్యోగ, ఉపాధ్యాయు లతో భారీ స్థాయి లో నిర్వ హించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సన్నాహాలు జరుగు తున్నాయి ఆ సంఘం నాయకులు నాగేశ్వర రావు కాసాని, బత్తిని గోపి ఒక ప్రకటన లో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయు ల పట్ల అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా, ఉద్యోగుల న్యాయ మైన డిమాండ్ల సాధన కోసం ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పిఆర్టియు టిఎస్) సూర్యాపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తంగేళ్ళ జితేందర్ రెడ్డి తీగల నరేష్ పిలుపు మేరకు సెప్టెంబర్ 1న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా కార్యక్రమా నికి నడిగూడెం మండలం నుండి అధిక సంఖ్య లో ఉపాధ్యాయు లు పాల్గొనా లని మండల శాఖ పక్షాన పిలుపు నిస్తునాము, అన్ని మేనేజ్ మెంట్ల ఉపాధ్యాయు లు తరలి రావాలి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జడ్పీహెచ్




ఎస్, ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాల లు, అన్ని రకాల గురుకులా లు, తెలంగాణ మోడల్ స్కూల్స్, కేజీబీవీ లు, ఆశ్రమ పాఠశాల లు, ఇతర అన్ని ప్రభుత్వ మరియు ప్రభుత్వ ఆధీనంలోని పాఠశాల లు, కళాశాల లు తదితర అన్ని మేనేజ్ మెంట్ల లో పని చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయు లు ఈ మహాధర్నా లో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల ని, మూడు సంవత్స రాలు గడుస్తున్నా పీఆర్సీని అమలు చేయ కుండా ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలను ప్రభుత్వం తీవ్ర నిరాశకు గురి చేస్తోంది అన్నారు. అదే విధంగా 2003 లో వెలువడిన డి ఎస్ సి నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాల కు ఎంపికై, 2004 సెప్టెంబర్ 1 తర్వాత విధుల్లో చేరిన డి ఎస్ సి 2003 ఉపాధ్యాయుల కు పాత పెన్షన్ విధానం (ఓపిఎస్) అమలు చేయాల్సిన న్యాయ మైన డిమాండ్ పై కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. పి ఆర్ టి యు టి ఎస్ ముఖ్య మైన డిమాండ్లు పీఆర్సీని తక్షణ మే అమలు చేయాలి. సీపీఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలి, పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)ను పునరుద్ధ రించాలి, 2003 లో వెలువడిన డిఎస్ సి నోటిఫికేషన్ ద్వారా ఎంపికై, 2004 సెప్టెంబర్ 1 తర్వాత ఉద్యోగాల్లో చేరిన డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల కు ఓపిఎస్ వర్తింప జేయా లి. మన హక్కుల కోసం జరిగే పోరాటం లో మనమే లేకుండా న్యాయం జరగదు. అందు వల్ల మన భవిష్యత్తు–మన పెన్షన్–మన హక్కుల కోసం మన మంతా ఒక్కటై కదలాల్సిన సమయం ఆసన్నమైంది. సెప్టెంబర్ 1న ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా కు వేలాదిగా తరలి వచ్చి మన ఐక్యత ను చాటుదాం. ఆ రోజున సాయం త్రం వరకు ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాక పోతే, తదుపరి ఉద్యమ కార్యా చరణ ను అదే రోజు ప్రకటిస్తారని రాష్ట్ర నాయకత్వం నుంచి స్పష్టం మైన సమాచారం వస్తుందనీ అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయు ల, హక్కుల కోసం ఐక్యంగా కదులు దాం––మహాధర్నా విజయవంతం చేద్దాం. అని కాసాని నాగేశ్వరరావు, బతిని గోపి పిలుపు నిచ్చారు.

## తిమ్మాపురం లోనే పునర్వాసం కల్పించాలి



**విఆర్ పురం-సత్య నిష్ఠ :** పోలవరం జిల్లా చిన్నమట్టపల్లి గ్రామ పంచాయతీ గుండు గూడెం గ్రామంలో శుక్రవారం పోలవరం ప్రాజెక్ట్ అధికారులు ఎస్డిసి డిఇఓ జెఈ గ్రామంలో గ్రామ సభ నిర్వహించి పోలవరం ముంపు ప్రధాన మైన సమస్య లు గ్రామస్థులతో అడిగి తెలుసుకున్నారు గ్రామస్థులు ల్యాండ్ టు ల్యాండ్ కాలనీ తిమ్మాపురం లోనే పునర్వాసం కల్పించాలని మాజీ సర్పంచ్ పిట్ట రామారావు పిసా ఉప అధ్యక్షులు కొట్టం జయరాజు అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో పాయం సత్యనారాయణ దుర్గా ప్రసాద్ లక్ష్మణరావు కుంజ రామారావు బాలరాజు వెంకటేష్ సోడే వెంకమ్మ పాపమ్మ బూబామ్మ వెంకటమ్మ లక్ష్మి చంద్రమ్మ చిన్నక్క పాల్గొన్నారు.

# పెరుగుతున్న నిత్యావసర ధరలు

- **కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై రావుల శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం**
- **పెరిగే ధరలకు అడ్డుకట్ట వేయడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలం**
- **సామాన్యుడి పరిస్థితి దయనీయంగా మారింది**

**నల్లగొండ-ఆగస్టు 28 (సత్యనిష్ట )**

పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. సామాన్యుడు



నిత్యావసర సరుకులు కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడిందని, సంచిలో డబ్బులు తీసుకెళ్లి జేబులో సరుకులు తెచ్చుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించుకుంటున్న మధ్యతరగతి ప్రజలకు చింతపండు, ఉల్లిగడ్డ, చక్కెర, పప్పులు, వంటనూనె వంటి నిత్యావసర సరుకులు కొనుగోలు చేయడం భారంగా మారిందన్నా రు. ప్రస్తుతం ఉల్లిగడ్డ కిలో ధర రూ.70 వరకు, చక్కెర కిలో ధర రూ.85 వరకు చేరిందని, నిత్యావసర ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందన్నారు. పెరుగుతున్న ధరల కారణంగా మధ్యతరగతి కుటుంబాలు ఒక పూట పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ధరలను అదుపులోకి తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించి, సామాన్యులు మరియు మధ్యతరగతి ప్రజలకు అండగా నిలవాలని ప్రభుత్వాలను కోరారు.

## బాలుర జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన ధరన్ తేజ



**తిరుమలగిరి సాగర్- ఆగస్టు 28 (సత్యనిష్ట )**

ఈనెల 29వ తేదీ నుండి కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జరిగే బీసీ రాయ్ ట్రోఫీ జూనియర్ బాలుర జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు నల్గొండ క్రీడాకారుడు పాలకూరి ధరన్ తేజ్ ఎంపికయ్యాడని ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండారు ప్రసాద్ బొమ్మపాల గిరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ధరన్ తేజ్ ఎంపికకు సహకరించిన తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ కు ధన్యవాదాలు తెలియజేస్తూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫుట్బాల్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## గుత్తా సుఖేందర్ రెడ్డి కి రాఖీ కట్టిన బ్రహ్మకుమారిస్ ప్రతినిధులు



**నలగొండ-ఆగస్టు 28( సత్య నిష్ఠ):** రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ సోదరీమణులు గుత్తా సుఖేందర్ రెడ్డికి రాఖీ కట్టి, రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో సోదరభావం, ప్రేమ, శాంతి, పరస్పర గౌరవం మరింత పెంపొందాలని ఆకాంక్షించారు.చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో శాంతి, ఆధ్యాత్మిక విలువలు, మానవతా భావాన్ని పెంపొందించేందుకు బ్రహ్మకుమారీస్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.

## అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు, ఆత్మీయతకు ప్రతీక రాఖీ పౌర్ణమి

- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**



**నల్లగొండ-ఆగస్టు 28 (సత్యనిష్ఠ )** అన్నా చెల్లెళ్లు,అక్కా తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు ఆత్మీయతకు ప్రతీకగా నిలిచేదే రాఖీ పౌర్ణమి అని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు.రక్షాబంధన్ సందర్భంగా జాజుల లింగంగౌడ్ గారికి ఆయన సోదరీమణులు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ.. అన్నా చెల్లెళ్ల మధ్య ఉండే ప్రేమానుబంధం ఎంతో గొప్పదని,ఎన్ని సంవత్సరాలు గడిచినా చెక్కుచెదరకుండా పది కాలాల పాటు నిలిచే ఈ పవిత్రమైన బంధం భారతీయ కుటుంబ వ్యవస్థకు పునాది వంటిదని అన్నారు.రాఖీ కట్టడం అనేది కేవలం ఒక సాంప్రదాయం మాత్రమే కాదని,సోదరసోదరీమణుల మధ్య ఉన్న ప్రేమ,నమ్మకం,బాధ్యత ఆత్మీయతలకు ప్రతీక అని పేర్కొన్నారు.సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి, జీవితాంతం తనకు అండగా నిలవాలని కోరుకోవడం, సోదరుడు తన సోదరిని ఎల్లప్పుడూ కాపాడుతూ, ఆపదలో అండగా ఉంటానని భరోసా ఇవ్వడం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు.భారతీయ సంస్కృతి, కుటుంబ విలువలను ప్రతిబింబించే రక్షాబంధన్ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా,ఆత్మీయంగా జరుపుకోవాలని జాజుల లింగంగౌడ్ ఆకాంక్షించారు.



## అన్న మనసు పెద్దదై... ఆప్యాయతకు అండగా నిలిచే వేళ...

**హైదరాబాద్-ఆగస్టు 28 (సత్యనిష్ఠ )** సీఎం రేవంత్ రెడ్డి అన్నకి "రాఖీ కట్టిన" మంత్రి కొండా సురేఖ అక్క మా అక్క సీతక్క, దేవాదాయ, అటవీ శాఖల మంత్రి కొండా సురేఖ రాఖీ పండుగ సందర్భంగా శుక్రవారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లడం, ముఖ్యమంత్రితో పాటు ఆయన మనవడికి బంగారంతో ప్రత్యేకంగా చేయించిన రాఖీలు కట్టి ఆశీర్వాదం తీసుకోవడం తాజా రాజకీయ పరిణామాల్లో ఆసక్తికరంగా మారింది. మరో మంత్రి సీతక్కతో కలిసి సీఎం నివాసానికి వెళ్లిన ఆమె ముఖ్యమంత్రికి రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు.



# విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మరో ఉద్యమం

- **అమరవీరుల స్ఫూర్తితో ప్రజలు పోరాడాలి: ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి**




**నల్లగొండ-ఆగస్టు 28 (సత్యనిష్ఠ )** విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలు మరో పెద్ద ఉద్యమానికి సిద్ధం కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. విద్యుత్ సంస్కరణలు, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 2000 ఆగస్టు 28న జరిగిన 'చలో అసెంబ్లీ' పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ అమరవీరులు రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డిలకు శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవన్‌లోని సీపీఐ(ఎం) కార్యాలయంలో అమరవీరుల చిత్రపటాలకు పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆనాడు విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన పోరాటం ఫలితంగానే నేటికీ ప్రభుత్వాలు విద్యుత్ చార్జీల పెంపుపై ఆచితూచి వ్యవహరిస్తున్నాయని అన్నారు.

**పోరాట ఫలితమే ఉచిత విద్యుత్**

వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేదలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ వంటి నిర్ణయాలు ప్రజా ఉద్యమాల ఫలితమేనని ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆనాటి పోరాటంలో ముగ్గురు అమరులైనప్పటికీ, వారి త్యాగాలు విద్యుత్ రంగంలో ప్రజల హక్కుల పరిరక్షణకు స్ఫూర్తిగా నిలిచాయని పేర్కొన్నారు. విద్యుత్ చార్జీల పెంపునకు ప్రభుత్వాలు ప్రయత్నించిన ప్రతిసారీ ప్రజా ఉద్యమాల ప్రభావం ప్రభుత్వాలపై ఉంటోందన్నారు.

**విద్యుత్ ప్రైవేటీకరణ ప్రమాదం**

కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగంలో సంస్కరణల పేరుతో ప్రైవేటీకరణకు ప్రయత్నిస్తోందని సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రాల పరిధిలో ఉన్న విద్యుత్ రంగంపై కేంద్రం మరింత నియంత్రణ సాధించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, సబ్సిడీలను పరిమితం చేయాలని రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తున్నారని విమర్శించారు. విద్యుత్ రంగాన్ని పూర్తిగా ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే భవిష్యత్తులో సామాన్యులు, రైతులపై తీవ్ర భారాలు పడే ప్రమాదం ఉందన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.డి. సలీం మాట్లాడుతూ.. ఆనాటి విద్యుత్ ఉద్యమంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిలకు పార్టీ తరపున జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పోరాటాల కారణంగానే 26 ఏళ్లుగా విద్యుత్ భారాలు నియంత్రణలో ఉన్నాయని అన్నారు.

**వైటీపీఎస్ ప్రైవేటీకరణను అడ్డుకోవాలి**

నల్లగొండ జిల్లాలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లోని రెండు విభాగాలను ప్రైవేటు సంస్థలకు అప్పగించే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని సలీం డిమాండ్ చేశారు. దీనికి వ్యతిరేకంగా ఉద్యోగులు ఇప్పటికే ఆందోళనలు నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం వల్ల ఉద్యోగ భద్రతతోపాటు ప్రజల ప్రయోజనాలు దెబ్బతింటాయని అన్నారు. దేశవ్యాప్తంగా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా రైతులు, ప్రజలు ఆందోళనలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజా ఉద్యమాలను పరిగణనలోకి తీసుకుని విద్యుత్ ప్రైవేటీకరణ, విద్యుత్ సంస్కరణల నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. "విద్యుత్‌ను ప్రభుత్వ రంగంలోనే కాపాడుకోవడం కోసం పోరాడినప్పుడే విద్యుత్ అమరవీరులకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుంది. కేంద్ర ప్రభుత్వం తన విధానాలను మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో మరింత విస్తృతమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తాం" అని సీపీఐ(ఎం) నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లిసిపిఎం జిల్లా నాయకులు సయ్యద్ హాషం, పుచ్చకాయ నర్సిరెడ్డి, రాచమల్ల వెంకట్రెడ్డి, గిరిబాబు, సాదక్కలి, పంచలింగం, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులతో మోడీ రక్షాబంధన్

**న్యూఢిల్లీ-ఆగస్టు 28 (సత్యనిష్ఠ )** తోబుట్టువుల మధ్య ప్రేమ, ఆప్యాయత, నమ్మకానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను దేశవ్యాప్తంగా శుక్రవారం (ఆగస్టు 28) ఘనంగా నిర్వహిస్తున్నారు. సోదరీమణులు తమ సోదరుల మణికట్టుకు రాఖీ కట్టి, వారి సుఖసంతోషాలను ఆకాంక్షిస్తుండగా.. సోదరులు ప్రేమకు గుర్తుగా బహుమతులు అందిస్తున్నారు. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సంప్రదాయబద్ధంగా రాఖీ వేడుకలు కొనసాగుతున్నాయి.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఢిల్లీలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు ప్రధానిని కలిసి ఆయనకు రాఖీలు కట్టారు.

